
ప్రజాశక్తి
సోమవారం 10 జూన్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు




కోడూరు తీరంలో పర్యాటకుల సందడి

తోటపల్లిగూడూరు :మండలంలోని కోడూరు సముద్ర తీరం లో ఆదివారం సందడి వాతావరణం ఏర్పడింది. మండుతున్న ఎండల ప్రభావం నుంచి ఉపశమనం పొందేందు కు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్య లో ప్రజలు కోడూరు తీరానికి తరలి వచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజల రాకపోకలు సాగాయి. కుటుం బాల సమేతంగా కదలి వచ్చి తీరం వెంబడి సందడి చేశారు. యువత ఆటపాటలతో సందడి చేసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటన లు సంభవిం చకుండా తీరం వెంబడి ఎస్ఐ జంపాని కుమార్ ఆధ్వర్యం లో పోలీసు బందోబస్తును ఏర్పాటైంది.సముద్రంలో లోతుకు వెళ్లకుండా విజిల్స్ వేస్తూ ప్రజలను పోలీసులు అప్రమత్తం చేశారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన ప్రజలతో కోడూరు సముద్ర తీరంలో పండుగ వాతావరణం నెలకొంది.


పర్యాటకులను అప్రమత్తం చేస్తున్న పోలీసులు

ఇదేందయ్యా ఇది.. నేను చూడలా..!

◆ఎంఎల్ఎలు, నేతల ఇళ్ల వద్ద అధికారుల నిరీక్షణ
◆పోలీసులు వంగివంగి దండాలు
◆చోటానాయకులకు పెరిగిన గిరాకీ

అధికారం ఎక్కడుంటే అక్కడే అధికారులు వాలిపోతారు.. ఒకప్పుడు ఏ ప్రభుత్వం వచ్చినా తమ విధులు తాము నిర్వహించుకుంటూ వెళ్లే అధికారులు ఇటీవల కాలంలో అధికారపార్టీ నేతల అడుగులకు మడుగు లొత్తుతున్నారు. ప్రతిపక్షపార్టీల నేతల దృష్టిలో వ్యతిరేకులుగా మారు తున్నాయి. గత ఐదేళ్ల వెసిపి ప్రభుత్వంలో రెవెన్యూ, పోలీసులు, రిజిస్ట్రేషన్‌తో పాటు ఆర్థికవసతులు సమకూరే శాఖలపై ఎంఎల్ఎలు, వారి ప్రధాన అనుచరుల దృష్టి ఉంటుంది. కొందరు అధికారులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీకి దాసోహం అవుతున్నారు. ఇటీవల వచ్చిన ఫలితాల్లో టిడిపి అఖండ విజయం సాధించిన విషయం తెలిసిందే. జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులు ఎంఎల్ఎలు, టిడిపి నేతల ఇళ్ల ముందు పడిగాపులు కాస్తున్నారు. అయ్యా..అయ్యా అంటూ తిరుగుతున్నారు. పూలబొకేలిచ్చి మచ్చిక చేసుకుంటున్నారు. బదిలీలు రానుండడంతో తమకు సహకరించాలంటూ ప్రాధేయపడుతున్నారు,.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అధికార టిడిపి నేతల ఇళ్ల వద్ద ఆపార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు సందేట్లో సడేమియా అన్నట్లు అధికారులు పడిగాపులు గాస్తున్నారు. ఒకప్పుడు పోలీసు, రెవెన్యూతోపాటు ఇతర అధికారులు నిజాయతీగా విధులు నిర్వహించేవారు. చట్ట ప్రకారం తమ విధులు పూర్తి చేసేవారు. ఇటీవల కాలంలో అటు వైసిపి, ఇటు టిడిపి పాలనలో ఏ పార్టీ అధికారంలో ఉంటే పార్టీ విధానాలు అమలు చేయడంతోపాటు, మంత్రులు, ఎంఎల్ఎ, నేతలు చెప్పినట్లు వినడం ఆనవాయితీగా వస్తుంది. ఇదే సమయంలో నాయకులు అడుగులకు మడుగులొత్తితేనే మంచి పోస్టింగ్‌లు ఉంటాయనే భావనతోపాటు, ఆర్థికంగా బలపడానికి ఉన్న అవకాశాలున్న చోట్ల అధికారుల వాలిపోతున్నారు. వైసిపి ప్రభుత్వ కాలంలో పోలీసులు ఇష్టాను సారంగా వ్యవహరించారనే ఆరోప ణలున్నాయి. రెవెన్యూ అధికారులు పెద్ద ఎత్తున అప్పటి అదికారపార్టీ నేతలు చెప్పినట్లు చేశారనే పేరుంది. గ్రావెల్, ఇసుక, రియల్ ఏస్టేట్ దందా, నుడా పరిధిలో అక్రమ లేఅవుట్లు, ఇరిగేషన్ కాలువలు, భూములు ఆక్రమించుకున్నా పట్టించుకోని అధికారులు, ఇలా అనేక విషయాల్లో కొందరు అధికారులు ఇష్టానుసానంగా వ్యవహరించారని టిడిపి నేతలు అప్పట్లో ఆరోపణలు చేశారు, ఇదే సమయంలో ఎక్కడెక్కడ అధికారులు వైసిపి నేతలకు సహకరించారో టిడిపి నేతలు జాబితా సిద్ధం చేశారు. నెల్లూరు నగరం, సర్వేపల్లి, కావలి, నెల్లూరు రూరల్, ఆత్మకూరు, ఉదయగిరి, కోవూరు నియోజకవర్గాల్లో అధికారులు వివిధ శాఖల అధికారులు ఎం ఎల్లు, వారి అనుచరులు చెప్పినట్లే చేశారని గతంలో చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు,. ప్రధానంగా కావలి నియోజకవర్గంలో అప్పటి ఎంఎల్ఎ రామ్‌రెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి, ఎంఎల్ఎ సతీమణి చెప్పినట్లు రెవెన్యూ అధికారులు వ్యవహరించారనే ఆరోపణలు న్నాయి. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రతోపాటు ఆపార్టీ నేతలు ఆరోపణలు చేశారు. టిడిపి అధికారంలోకి రావడంతో రెవెన్యూ అధికారులు, పోలీసులు బీద రవిచంద్ర, స్థానిక ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి ఇంటిచుట్టూ తిరుగు తున్నారు. బొకేలిచ్చి మచ్చిక చేసుకుంటున్నారు. ఎలాంటి సమయం లోనూ ఆ అధికారులను వదలొద్దని ఆపార్టీ నేతలు ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. సర్వేపల్లి నియోజకవర్గంలో గత ఐదేళ్ల నుంచి రెవెన్యూ, పోలీసు అదికారులు అప్పటి మంత్రి కాకాణి గొవర్ధన్‌రెడ్డి చెప్పినట్లు నడుచుకున్నారని, భూములు ధారాదత్తం చేశారని ఆరోపణలు చేశారు. పొదలకూరు మాజీ తహశీల్దారు స్వాతిని సస్పెండ్ చేశారు. ఇంకా ఆనేక మంది పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారని ఆయన కొంత కాలం నుంచి చెబుతున్నారు. ఇప్పుడు చంద్రమోహన్‌రెడ్డి ఎంఎల్ఎ కావడంతో ఇక్కడ పనిచేసిన అధికారులను ఏం చేయాలో తెలియని నానా హైరానా పడుతున్నారు.

తెలిసిన నేతలను పట్టుకొని ఆయనకు కలవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోనూ ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డిని కాదని కొందరు వైసిపి నేతలు చెప్పినట్లు నడుచుకున్న అధికారులు ఇప్పుడు శ్రీధర్‌రెడ్డి కలిసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు ఆఫీసుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఉదయగిరి, కోవూరు, ఆత్మకూరు, నియోజ కవర్గాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతోంది. నూతన ప్రభుత్వ ఏర్పాటు, మంత్రివర్గంలో స్థానం కోసం ప్రయత్నాల్లో ఎవరి ఉన్నారు. తరువాత అధికారుల బదిలీలు, చర్యలు ఉంటాయనే ప్రచారం సాగుతోంది." సార్ మేం మీ అభిమానులమే ఆ పార్టీ అధికారంలో ఉండడంతో అలా చేయాల్సి వచ్చింది." క్షమించండి సార్ అంటూ ప్రాధేయపడుతున్నట్లు సమాచారం. అధికారులు నిజాయతీగా పనిచేసిన వారికి ఎలాంటి ఇబ్బంది లేక పోయినా అధికారపార్టీనేతల ఆశీర్వాదం కోసం పనిచేసిన అధికారులు మాత్రం వణుకుతున్నారు. ఏం జరుగుతుందో చూడాలి..


టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రను కలిసిన ఇరిగేషన్ ఎస్ఐ


మాజీ ఎంఎల్ఎ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని కలిసిన సిఐ



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు

ఇటీవల ప్రకటించిన పది పరీక్షా ఫలితాల్లో ప్రతిభను కనపరిచిన జనహిత వాత్సల్య ఆశ్రమ విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నగరంలోని వనంతోపు సెంటర్ కొండాయపాలెం జనహిత వాత్సల్య ఆశ్రమంలో సేవా టీం సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి చెందిన విద్యార్థులు పది పరీక్షలల్లో మంచి మార్కులు సాధించిన 18 మంది విద్యార్థినీ విద్యార్థులను అభినందించడంతోపాటు ఒక్కొక్క విద్యార్థికి రూ.1000/-లు వంతున ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఏపీ హంస (హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు మాట్లాడుతూ 10 మంది విద్యార్థులకు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ అధికారి బాలకష్ణారెడ్డి, ఇద్దరు విద్యార్థులకు సబ్ ట్రెజరీ అధికారి రమణ రావు, ఒక విద్యార్థికి కమల్ కిరణ్ ఎఓ , ఇద్దరు విద్యార్థులకు పబ్లిక్ హెల్త్ నర్స్ సక్కుబాయమ్మ, మరో ముగ్గురు విద్యార్థులకు హెల్త్ సూపర్వైజర్ వసంత నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చివరగా ఆశ్రమ పిల్లలందరికీ స్నాక్స్ కల్పం శ్రీనివాసులు అందజేశారు.

శ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ తల్లిదండ్రు లేని బిడ్డలను ప్రోత్సహిస్తూ వాళ్ళ విద్యాభివద్ధిలో సహాయం చేస్తున్న దాతలందరికీ అభనందనలు తెలిపారు. చివరగాగూడూరు సబ్ ట్రెజరీ అధికారి ఎస్కే మక్బుద్ రు. 5000లు విలువ చేసే ప్రొవిజన్స్ , రూ.2000లు విలువ చేసే స్నాక్స్ ను ఫార్మసీ ఆఫీసర్ బాను రేఖ ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. దాతలు మాట్లాడుతూ వాత్సల్య ఆశ్రమం భారతీయ విద్యా వికాస్ స్కూల్ అధ్యాపకులను ఆశ్రమ నిర్వాహకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు సేవలు కొనియాడటంతో పాటు వారిని అభి నం దించారు.సేవా టీం నిర్వాహకులు పరిమళ, రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు ఖాదర్ మస్తాన్, ఆశ్రమ చార్టెడ్ అకౌంటెంట్ దుర్గాప్రసాద్, సాఫ్టువేర్ ఇంజనీర్ వెంకట సాయి కళ్యాణ్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ దగ్ధం

ప్రజాశక్తి-గుడ్లూరు

బంగాళాఖాతంలో అల్పపీడనం.. నైరుతి రుతుపవనాలు కారణంగా గుడ్లూరు లో శనివారం రాత్రి నుంచి ఆదివారం వేకువ జాము వరకు మెరుపులు.. పిడుగుల వర్షం కురిసింది. దీంతో గుడ్లూరు మెయిన్ బజారులో శివాలయం దగ్గర ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పిడుగు పడటం వల్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. దీంతో స్థానిక గిరిజన కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. విద్యుత్ అధికారులు ఆదివారం మధ్యాహ్నం నుంచి నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించారు.



ఇంటూరిని కలిసిన ఐటిడిపి బృందం

'ఇంటూరి'ని కలిసిన ఐటిడిపి బృందం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగిరి దాదాపు రెండు దశాబ్దాలు అయింది. పార్టీ క్లిష్టమైన పరిస్థితుల్లో ఇన్‌ఛార్జి బాధ్యతలు ఇంటూరి నాగేశ్వరరావు చేపట్టిన నాటి నుంచి కార్యకర్తలను, పార్టీలోని వివిధ అనుబంధ సంఘం నాయకులను, సీనియర్ నేతలను అందరిని కలుపుకొని ఏక తాటిపైకి తీసుకొచ్చి ప్రతి కార్యకర్త సమస్య తన సమస్యగా తీసుకొని అక్కున చేర్చుకొని తద్వారా నియోజకవర్గంలో సైకిల్ ను పరుగెత్తించారు. సోషల్ మీడియా వేదిక ఐటీడీపీ ద్వారా ఇంటూరి నాగేశ్వరావు తెలుగుదేశం పార్టీ తరుపున చేసే ప్రతి కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ ఇంటూరి నాగేశ్వరరావును పార్టీ విజయంలో తమకు అప్పజెప్పిన బాధ్యతను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ట్రెండ్ చేసినట్లు తెలిపారు. .ఆదివారం ఇంటూరిని ఐటిడిపి బృందం కలిసింది. దేశ విదేశాలలో దేశ నలుమూలల ఉన్న ప్రతి టిడిపి కార్యకర్తలకు ఓటు హక్కు వినియోగించుకోవాలని తద్వారా మన రాష్ట్రంలో నారా చంద్రబాబునా యుడుని ముఖ్యమంత్రిగా, తనను కందుకూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్‌గా గెలిపించాలని పిలుపునిచ్చిన ఇంటూరి నాగేశ్వరావుకి ప్రజలు పట్టంకటారు. గత రెండు దశాబ్దాలుగా కందుకూరు నియోజ కవర్గంలోటిడిపి జెండా ఎగరలేదు...2024 సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికలలో విజయ దుందుభి మోగించి కందుకూరు గడ్డ పై టిడిపి జెండాను రెపరెపలాడించి చరిత్ర సష్టించిన ఘనత ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు అని పేర్కొన్నారు. నియోజకవర్గ ఐ-టీడీపీ అధ్యక్షులు షేక్ మున్న, నియోజకవర్గ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి ముళ్ళపాటి మహేష్, నియోజకవర్గ ఐటీడీపీ ఉపాధ్యక్షులు రాజశేఖర్, రామకష్ణ, నియోజవర్గ ఐటిడిపి సెక్రటరీ మోదేపల్లి రమేష్, షేక్ షరీఫ్, కందుకూరు పట్టణ ఐటీడీపీ కోఆర్డినేటర్ వలేటి వెంకటేశ్వర్లు, ఉలవపాడు మండల ఐటిడిపి అధ్యక్షులు మట్టేపు సురేంద్ర, వలేటివారిపాలెం మండల ఐ టిడిపి అధ్యక్షులు మేకల.అశోక్, గుడ్లూరు మండల ఐటీడీపీ అధ్యక్షులు దివాకర్ పాల్గొని విజయచిహ్నం గా ఇంటూరి నాగేశ్వరరావు గారికి చిత్రపటాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

'ఇంటూరి' అభిమానుల పాదయాత్ర

ప్రజాశక్తి-కందుకూరు : సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం సాధించిన నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి గా కందుకూరు నియోజకవర్గ ఎంఎల్ఎగా ఇంటూరి నాగేశ్వరావు భారీ మెజారిటీతో గెలిచినందుకు ఇంటూరి నాగేశ్వరావు అభిమానులు మొక్కు తీర్చుకునేందుకు కందుకూరు అంకమ్మ తల్లి ఆలయం నుంచి తిరుమలకు పాదయాత్ర రెండు రోజు రామదూత ఆశ్రమం నుంచి బయలు దేరింది. అబ్బూరి వేణు, అబ్బూరి చందు, మధిర బ్రహ్మరూప్, పత్తిపాటి పవన్, మద్దెల సాయి, వేములూరి సాయి, వేములూరి బ్రహ్మం, వేంకట్, రమణయ్య, సంపత్, శ్రీను ఇంకా పాల్గొన్నారు.



ఘనంగా పాలాభిషేకం

ప్రజాశక్తి -వెంకటాచలం

మండలంలోని గోవిందరాజపురం లో ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రముఖ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం దిశ దశ మారుతుందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఎన్డీఏ క్యూటమి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అత్యధిక మెజార్టీ కల్పించినందుకు సర్వేపల్లి ప్రజలకు కృతజ్ఞతుల తెలిపారు. మనుబోలు మండల అధ్యక్షుడు ప్రసాద్, సుధాకర్ పవన్ కోటేశ్వర్ రెడ్డి సుబ్రహ్మణ్యం శ్రీహరి పిచ్చయ్య మహేష్ హరి తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి సభ్యుడు అజయ్ రెడ్డి ముప్పవరపు చిన్న ఉన్నారు.

మామిడి ఎగుమతులు..!

సరుకు దొరక్క దళారుల ఇక్కట్లు - బంగినపల్లి మామిడి టన్ను ధర రూ .60వేలు

ప్రజాశక్తి-కందుకూరు :

కందుకూరు నియోజకవర్గం నుంచి ఇతర రాష్ట్రాలకు బంగినపల్లి మామిడి ఎగుమతుల సాగుతున్నాయి. మహారాష్ట్ర, హర్యానా, చత్తీఘడ్ వంటి రాష్ట్రాలకు బంగినపల్లి మామిళ్ల ఎగుమతులు జరుగుతున్నాయి. నియోజకవర్గంలోని ఉలవపాడు కేంద్రంగా ఈ ఎగుమతులు సాగుతున్నాయి. ఇతర రాష్ట్రాల వ్యాపారులతో ఉలవపాడు ప్రాంతానికి చెందిన దళారులకు సంబంధాలు ఉన్నాయి. దీంతో ఈ దళారులు కందుకూరుతో పాటు కావలి, ఉదయగిరి నియోజకవర్గలలోని మామిడి తోటల నుంచి బంగినపల్లి మామిళ్ళ కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. ఈ ఎగుమతులు ఏటేటా జరిగేవి అయినప్పటికీ పంట దిగుబడి తక్కువగా ఉండడంతో ఎగుమతులు కూడా తగ్గాయి. ప్రతికూల వాతావరణం వల్ల ఈసారి నెల్లూరు జిల్లాలో కేవలం 15 శాతం పంట దిగుబడి వచ్చింది. జిల్లాలో సుమారు 24 వేల ఎకరాలలో మామిడి తోటలు విస్తరించి ఉండగా వాటిలో దాదాపు 15 వేల ఎకరాలు కందుకూరు నియోజకవర్గంలోనే ఉన్నాయి. ప్రతికూల వాతావరణం వల్ల అధిక శాతం తోటల్లో పూతలు పూయనే లేదు. దీంతో సహజంగానే పంట దిగుబడి తగ్గింది. పంట దిగుబడి తగ్గడంతో మామిడికాయల ధరలు రైతులకు లాభసాటిగా పలుకుతున్నాయి. బంగినపల్లి మామిళ్ళ ధర నాణ్యతను బట్టి టన్ను 45 వేల రూపాయల నుంచి 60 వేల రూపాయల వరకు పలుకుతున్నాయి. బెంగుళూరా మామిళ్ళ ధరలు టన్నుకు 28 వేల నుంచి 30 వేలు రూపాయలు పలుకుతున్నాయి.

ఈ జిల్లాలో పండే బెంగుళూరు రకం అత్యధికం చిత్తూరు జిల్లాలోని జ్యూస్ ఫ్యాక్టరీలకు ఎగుమతి అవుతాయి. చెరుకు రసం మామిడి ధర టన్నుకు 40,000 నుంచి 45 వేల రూపాయల వరకు పలుకుతుంది. అయినా తగినని మామిడికాయలు దొరకకపోవడంతో ఇతర రాష్ట్రాలకు సరుకు ఎగుమతి చేసే దళాలు ఇక్కట్లు పడుతున్నారు. ఇక్కడ నుంచి హర్యానాలోని గురుగావు వంటి నగరాలకు మామిడి ఎగుమతి చేయాలంటే లారి బాడుగా ఒక్క లక్ష 60 వేల రూపాయలు ఉంటుంది. అందువల్ల మూడు నాలుగు టన్నుల మామిళ్ళను అంత దూరం వేగమతి చేయలేరు. కనీసం 15 నుంచి 18 టన్నుల బంగినపల్లి మామిడి కాయలు దొరికితేనే గురుగావు వంటి నగరాలకు ఎగుమతులు జరుగుతాయి. అతి కొద్ది తోటల్లో మాత్రమే ఇంత సరుకు దొరుకుతుండడంతో దళాలు మామిళ్ళ కొనుగోలుకు ఊరూరా తిరుగుతున్నారు.


అంతర్ రాష్ట ఎగుమతులకు లారీకి ఎత్తడానికి సిద్ధంచేసిన బంగిన పల్లి మామిడి


కాయలు లేని మామిడి తోట

పార్టీ కోసం పదవిని వదిలేశారు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :పదవులను కాపాడకోనేందు కోసం రోజుకో పార్టీ, పూట కో పార్టీ మారే వారు ప్రస్తుత రాజకీయాల్లో చాలా మంది ఉంటారు. పార్టీ కోసం పదవులను తణ పాయంగా భావించే వారిని వేళ్లపై లెక్కించొచ్చు. ఆ కోవలోకి వస్తారు మండలం లోని పొట్లపూడి గ్రామానికి చెందిన వైసిపి రాష్ట్ర నాయకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి. వైసిపి కోసం సుధీర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటీవ్ ఫెడరేషన్ (ఎపిడిడిఎస్‌సిఐ సి నాన్ అఫషియల్ (రాష్ట్ర స్థాయి) చైర్మన్ పదవిని వదిలేశారు. ఈ ఎన్నికల్లో వైసిపి ఓటమి, ముఖ్యంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి అపజయంతో సుధీర్‌రెడ్డి బాధపడలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర స్థాయి పదవి కి ఆయన రాజీనామా చేశారు. నాటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మా జీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రె డ్డి వీరాభిమాని సుధీర్ రెడ్డి. విజయ డెయిరీ ఆవిర్భావం నుంచి టిడిపి స్వా ధీనంలో ఉన్న చైర్మన్ ప దవి పై అ లుపెరుగని పోరాటం చేసి కైవసం చేసుకుని కాంగ్రెస్ ఖాతాలో వేశారు. నా టి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఆదేశాలను బేఖాతర్ చేసి రాజశేఖర్ రెడ్డి ఓదా ర్పు యాత్రలో సుధీర్ రెడ్డి పాల్గొని జగన్మోహ న్ రెడ్డి వెంట సుధీర్ రెడ్డి నడిచారు.దీంతో వారు విజ య డై రీ చైర్మన్ పదవి నుంచి సుధీర్ రెడ్డి ని దింపేందు కు కుట్రలు పన్నారు. మాజీ ముఖ్యమంత్రి రాజశే ఖర్ రెడ్డిపై ఉన్న అభిమానంతో పోరాడి సాధించిన జి ల్లా స్థాయి విజయ డైరీ చైర్మ న్ పదవిని తణ ప్రాయం గా భావించి సుధీర్ రెడ్డి త్యజించారు. తాజాగా ఈ ఎన్నికల్లో వైసిపి ఓటమిని జిర్ణిం చుకోలేక రాష్ట్ర స్థా యి హోదా కలిగిన ఎపిడిడిఎస్ సిఐసి చైర్మన్ పదవికి సుధీర్ రెడ్డి రాజీనామా చేశారు.దీంతో సుధీర్ రెడ్డిపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.


చిల్లకూరు సుధీర్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకులు



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

జెఈఈ అడ్వాన్స్ ఫలితాలలో

'ఒవెల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ

నెల్లూరు మాగుంట లే అవుట్‌లోని ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్ 2024 ఫలితాలలో జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. కొండేటి అర్పిత సంజిత్-552, అమర్తలూరి వెంకట లిఖిల్ బాబు - 808, రాయవరపు రాజేష్ - 1054, సమాధి వెంకట సంతోష్ కుమార్ యాదవ్- 1414, పొన్నూరు గితేశ్వర్ -2242, పుల్ల అఖిల్-2880, భీమ తాటి అనన్య - 3875 వంటి అత్యంతమ ర్యాంకులను జాతీయస్థాయిలో సాధించి గర్వకారణంగా నిలిచారు. ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాంగిశెట్టి వేణు మాట్లాడుతూ పాన్ ఇండియా స్థాయి లెక్చరర్స్ చే బోధన ప్రతి తరగతిలో పరిమిత విద్యార్థులచే ఉంచి వ్యక్తిగత శ్రద్ధను కనపరచడం. పటిష్టమైన పరీక్షా విధానాలు ఒత్తిడి లేని ప్రణాళికతో పాటు ఎన్నో నూతన విధానాలతో ముందుకు సాగడమే ఓవెల్ విజయాలకు మూల కారణమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ ఈ విజయాలకు పరోక్షంగా సహకరించిన తల్లి దండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. మొబైల్ విద్యాసంస్థల సిఇఒ రంగిశెట్టి ప్రమీల జి.ఎం. మహదేవ్ ఈ డి బాలు ఎజిఎం .గం గాధర్ ఐ.ఐ.టీ. అధ్యాపకులు సుధీర్ ,రాము, పుల్లారావు పాల్గొన్నారు.

'విశ్వసాయి' విజయకేతనం

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ : జెఈఈ అడ్వాన్స్ ఫలితాలలో విశ్వసాయి జూనియర్ కళాశాలకు చెందిన వై. శరన్వేష్ జాతీయస్థాయిలో 3430వ ర్యాంకు, ఎం. దివ్యశ్రీ జాతీయస్థాయిలో 5333వ ర్యాంకు, ఎన్. కార్తీక్ జాతీయస్థాయిలో 1430 వ ర్యాంకు, బి. సిద్ధార్థ మౌర్య జాతీయస్థాయిలో 4316 వారి ర్యాంకు సాధించారు విద్యార్థుల నిరంతర కషి అధ్యాపకుల పర్యవేక్షణ ఈ విజయాలు కారణమని విశ్వ సాయి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ తెలిపారు. విజయాలను సాధించిన విద్యార్థులను అధ్యాపక అధ్యాపక ఇతర సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. తాము రూపొందించి అవలంభిస్తున్న స్ట్రెస్ ఫ్రీ ఎడ్యుకేషన్, 5 స్టెప్ ప్రోగ్రాం ద్వారా ఎంపిసిలో కూడా మంచి ఫలితాలు సాధించామని విశ్వ సాయి విద్యాసంస్థల వైస్ చైర్మన్ కష్ణమోహన్ తెలిపారు. విజయాలు సాధించిన విద్యార్థులు బై.పి.పి లోనే కాక ఎంపిసిలో కూడా విశేష కషి చేస్తున్నారన్నారు. ఎనటానికి ఈ ఫలితాలే నిరూపణ జాతీయ స్థాయిలో విశేషాలు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారిని ప్రోత్సహించిన అధ్యాపక అధ్యాపకతర బందాన్ని కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. ఈ విజయ పరంపర భవిష్యత్తులో అన్ని పోటీ పరీక్షల్లో కూడా కొనసాగుతుందన్నారు. విశ్వసాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ అధ్యాపక అధ్యాపకత సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం


రామోజీరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న కాకర్ల సురేష్ కుటుంబసభ్యులు

రామోజీరావుకు నివాళులు

ప్రజాశక్తి-ఉదయగిరి
తెలుగు వెలుగు జాతి ఆణిముత్యం ఈనాడు గ్రూప్ సంస్థల వ్యవస్థాపకుడు చెరుకూరి రామోజీరావు పరమపదించడం తెలుసుకున్న ఎంఎల్ఏ కాకర్ల సురేష్ కాకర్ల ప్రవీణ దంపతులు కుమార్తె కాకర్ల ధాత్రి హైదరాబాదులోని రామోజీ ఫిలిం సిటీలో ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళి లర్పించారు. ఈ సందర్భంగా కాకర్ల మాట్లాడుతూ రామోజీరావు మృతి జర్నలిజం రంగానికి పేద బడుగు బలహీన వర్గానికి తీరని లోటు అని అభివర్ణించారు. అదేవిధంగా రామోజీరావు ఎన్నో సంస్థలు ఏర్పాటు చేసి ఈ దేశంలో ఎందరికో ఉపాధి కల్పిస్తూ దేశంలో ఎక్కడ ప్రకృతి విపత్తులు జరిగినా తన సంస్థల ద్వారా ఎంతోమంది పేదలను ఆదుకున్నారని గుర్తు చేశారు. అటువంటి అధినేత మన మధ్య లేకపోవడం తెలుగు ప్రజలకు తీరని లోటని ఆయన దిగ్భ్రాంతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితోపాటు మాజీ ఎపిఎస్ఐడి డైరెక్టర్ అంకినపల్లి ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు అక్షర యోధుడని ఎఎస్‌పేట మండల టిడిపి నాయకులు కొనియాడారు. రామోజీరావు మృతిపై ఎఎస్‌పేటలోని దర్గా సెంటర్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామోజీరావు చిత్రపటానికి పూలు చల్లి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు మాట్లాడుతూ సాధారణ జీవితం నుంచి అసాధారణ స్థాయికి ఎదిగిన రామోజీరావు జీవితం నేడు ఎందరికో ఆదర్శమని తెలిపారు. రామోజీరావు సినిమా ఇండస్ట్రీకి ఎంతో సేవ చేశారని, జర్నలిజం సాహిత్యం విద్యలో ఆయన అందించిన సేవలకు పద్మభూషణ్, పద్మ విభూషణ్ బిరుదులు ప్రభుత్వం ఇచ్చి గౌరవించిందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కంచర్ల శ్రీహరి నాయుడు, షేక్ జిలాని భాషా, షేక్ ఖాదర్ బాషా, షేక్ ఖాజా మియా, మా భాష, రహమత్, నవాజ్, యజ్దాని, జకీర్ బాబు, తదితరులు పాల్గొన్నారు. ఎఎస్‌పేటలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలు చల్లి సంతాపం తెలియజేశారు.



ప్రజాశక్తి-మర్రిపాడు : మీడియా దిగ్గజం, ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు అంతిమయాత్ర సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లో టిడిపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అశ్రునయనాలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జనార్ధన్ నాయుడు, మాజీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ, యలగాల వెంకటేశ్వర్లు, కర్యావుల శ్రీనివాసులు, మద్దిపాటి శ్రీనివాసులు నాయుడు, గోపిదేసి కొండయ్య, యర్రగంగు వెంకటేశ్వర్లు, గ్రామ టిడిపి అధ్యక్షులు శాఖాపురం సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




టిడిపి నాయకులకు స్వాగతం

ప్రజాశక్తి-కావలి
సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించబోతున్న సందర్భంగా, అలాగే కందుకూరు నియోజకవర్గ ఎంఎల్ఏగా ఇంటూరి నాగేశ్వరావు భారీ మెజారిటీతో గెలిచినందుకు "ఇంటూరి నాగేశ్వరావు అభిమానులు మొక్కు తీర్చుకునేందుకు, కందుకూరు "అంకమ్మ తల్లి" ఆలయం నుంచి తిరుమలకు పాదయాత్రగా శనివారం బయల్దేరారు. ఈ పాదయాత్ర అబ్బూరి వేణు ఆధ్వర్యంలో కావలికి చేరినప్పుడు ఉలవపాడు మండల వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కమిటీ కోఆర్డినేటర్‌గా పనిచేసిన "మందాడి ప్రసాద్" పాల్గొని వారికి సంఘీభావం తెలపడం జరిగింది. వారికి పాదర్తి నాగరాజు షాప్ దగ్గర వామ్ మహిళా విభాగం చేసి చలివేంద్రంలో చల్లని మజ్జిగను పాదర్తి నాగరాజు, పాదర్తి ఉదయ్ కుమార్, చెన్నా కొండల రావు, దుగ్గిశెట్టి హేమలతలు ఏర్పాటు చేశారు. ఈ పాద యాత్రలో అబ్బూరి వేణు, అబ్బూరి చందు, మధిర బ్రహ్మరూప్, పత్తిపాటి పవన్, మద్దెల సాయి, వేములూరి సాయి, వేములూరి బ్రహ్మం, కొంగల సాయిప్రకాష్, కరేడు నుండి రమణ ఇంకా పలువురు పాల్గొంటున్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పలువురు నాయకులు వీరికి సంఘీభావం తెలిపారు.

వైభవంగా కళ్యాణోత్సవం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల)



మండల కేంద్రమైన చేజర్ల గ్రామంలోని దక్షిణపు వీధి రామాలయం వద్ద ఆదివారం ఉదయం సీతారాముల కళ్యాణం వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య, భక్తుల జయజయ ధ్వానాలు, రామనామ స్మరణలతో వైభవోపేతంగా జరిగింది. మూడు రోజుల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి గరుడ వాహనంపై రాముల వారిని గ్రామోత్సవం జరిపారు. రెండవ రోజు ఆదివారం స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవానికి గ్రామానికి చెందిన చుండి రామలింగారెడ్డి లక్ష్మీసునీత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, సాయంత్రం వసంతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

నాణ్యతగా రోడ్డు పనులు చేయాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట
ఆత్మకూరు క్రాస్ రోడ్డు నుండి ఎఎస్‌పేట మీదుగా హసనాపురం వరకు చేస్తున్న తారు రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేయాలని మండల టిడిపి నాయకులు తెలిపారు. ఆత్మకూరు నుండి హసనాపురం వరకు తారు రోడ్డు నిర్మాణం కోసం సుమారు రూ.9కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులతో రోడ్డు పనులను కాంట్రాక్టర్ చేస్తున్నారు అయితే ఎఎస్‌పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాకు అత్యధికంగా ఇతర ప్రాంతాల నుంచి వాహనాలలో దర్గాకు వస్తూ ఉంటారు. ఈ రోడ్డుపై అధికంగా వాహనాలు వస్తూ ఉంటాయని రోడ్డును నాణ్యతగా ఉండే విధంగా చూడాలని వారు కోరారు. నాణ్యత లోపించిన నాసిరికంగా పనులు చేసిన విజిలెన్స్ అధికారులకు సమాచారం అందిస్తామని తెలిపారు. ఈ మేరకు రోడ్డు పనులను టిడిపి నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు, నాయకులు షేక్ జిలాని భాషా, షేక్ ఖాజా మియా, షేక్ ఖాదర్ బాషా, బాబు, యస్ధాని, తదితరులు పాల్గొన్నారు.

గుంతలమయంగా రోడ్డు

- అవస్థలు పడుతున్న ద్విచక్ర వాహనదారులు
- మరమ్మతులకు నోచుకోని రోడ్లు

ప్రజాశక్తి వరికుంటపాడు
మండలంలోని పలుచోట్ల రోడ్లు గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోడ్లు కనీసం మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రజలంతా తీవ్ర ఆవేదనను వ్యక్త పరుస్తున్నారు. మండలంలోని తొడుగుపల్లి రోడ్డు అంతా కంకర తేలి గుంతలు గుంతలుగా వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. తొడుగుపల్లి గ్రామానికి వెళ్లాలంటే గంటల సమయం పడుతుందని రాత్రుల పూట ఈ రోడ్డులో ప్రయాణం చేయాలంటే ప్రాణం పోయినట్లేనని ద్విచక్ర వాహన దారులు వాపోతున్నారు. దాదాపు ఈ రోడ్డు వేసి ఎన్నో సంవత్సరాలు అవుతుందని ఇంతవరకు ఈ రోడ్డు ఏ అధికారి కూడా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ రోడ్డు కొండాయపాలెం నుండి తొడుగుపల్లి, పామూరు పల్లె, గ్రామాల వైపుగా ప్రకాశం జిల్లా రాజుపాలెం, ఖమ్మంపాడు మీదగా ప్రయాణాలు సాగిస్తుంటారు. రోడ్డులో తారు అంత లేచిపోయి కంకర బయటపడి వాహనదారులకు


అధ్వానంగా తయారైన రోడ్డు

పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయని వాహనదారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ రవాణా రోడ్డు శాఖ అధికారులు స్పందించి ఈ తారు రోడ్డుకు మరమ్మతులు చేపించి ఆయా గ్రామాల వాహనదారులను ప్రమాద బారిన పడకుండా ఉండేందుకు మరమ్మతులు చేయాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

డి.నాగేంద్ర, తొడుగుపల్లి గ్రామం



రాత్రి సమయంలో ఈ రోడ్డు ప్రయాణం చేయాలంటే ప్రాణం పోతుంది. వివిధ పనుల నిమిత్తం పక్క గ్రామాలకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వచ్చే క్రమంలో రాత్రి సమయం కావడంతో గుంతలు కనిపించక చాలామంది ప్రమాదాలకి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నాను.

మద్దినేని వెంగళరావు, తొడుగుపల్లి గ్రామం



మా గ్రామం నుండి ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రమైన వరికుంటపాడుకు వెళ్లాలంటే రోడ్డు బాగాలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నాము.

కార్యకర్తలను అదుపు చేయాలి

ప్రజాశక్తి-కావలి
2024 ఎన్నికల్లో ఎన్.డి.ఎ. కూటమిని ఓటర్లు అత్యధిక మెజారిటీతో గెలిపించారని గెలిచిన, ఓటమి పాలైన పార్టీలు తమతమ కార్యకర్తలను హింస, విధ్వంసాలు చేయకుండా నిరోధించాలని సామాజిక మహిళా కార్యకర్త చాకలకొండ శారద ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జూన్ 4వ తేదీ ఫలితాల విడుదల తర్వాత నిషేధించబడిన విజయోత్సవాలు జరిగినా, ఎలాంటి విధ్వంసాలు జరగకపోవడం హర్షణీయమన్నారు. కానీ విజయోత్సాహంతో జరిపిన వేడుకలకు ఎవరికీ అభ్యంతరం ఉండదన్నారు. 5వ తేదీ నుండి అక్కడక్కడా విగ్రహాలు, ప్రభుత్వ – ప్రయివేట్ ఆస్తుల ధ్వంసం జరుగుతున్నట్లు వార్తలు వినవస్తున్నాయన్నారు. ప్రజలిచ్చిన తీర్పును మనఃపూర్వకంగా గౌరవించాలే గానీ, విజయం మత్తుతో ప్రత్యర్థి పక్షాల విగ్రహాలు, నేమ్ ప్లేట్లు, దిమ్మెలు, ఆర్‌బికె భవనాలను, జ్ఞాపికలను విధ్వంసం చేయడం ఏ రాజకీయ పార్టీకి ప్రతిష్ట పెరగదన్నారు. విజయం సాధించిన కూటమి లోని పార్టీలు తమ కార్యకర్తలను అదుపు చేసుకోవాలని, సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించ కుండా చూడాలన్నారు. 2019 ఎన్నికల్లో గెలిచిన పార్టీ చేసిన దాడులు, ధ్వంసాలు పునరావృతం అయితే వారికి, వీరికి ఏం తేడా ఉంటుందన్నారు.

ఎపిటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం

ప్రజాశక్తి-కావలి



ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎ.పి.టి.ఎఫ్.) జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం కావలిలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల సెమినార్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల మాట్లాడుతూ జిఒ నెంబర్.117ను వెంటనే రద్దు చేయాలి అని, అలాగే విద్యాశాఖ డైరెక్టర్ ప్రవీణ్ ప్రకాష్‌ను విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు దశరథ రాములు మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణ కోసం ఎపిటిఎఫ్ అనునిత్యం పాటుపడుతుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి హజరత్ మాట్లాడుతూ సభ్యత్వాన్ని అందరూ ఆగస్టు చివరిలోగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కావలి డివిజన్‌కు సంబంధించిన కావలి, కావలిఅర్బన్, రూరల్, జలదంకి, బోగోలు, కొండాపురం, కలిగిరి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రామారావు, రఘునాథ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు జి.కృష్ణయ్య, కె.నరసింహారావు, వివిధ మండలాల నాయకులు మధుసూదన్ రావు, సంజీవ్‌కుమార్, రమణకుమార్, హరిబాబు, వై వి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నీట్‌లో మోక్షజ్ఞ ప్రతిభ

ప్రజాశక్తి-మర్రిపాడు



మర్రిపాడు గ్రామానికి చెందిన మద్దిపాటి శ్రీనివాసులు, రమాదేవి దంపతుల కుమారుడు మోక్షజ్ఞ నీట్ పరీక్షల్లో ప్రతిభ కనపరిచారు. 720మార్కులకు గాను 666 మార్కులు సాధించి ఆల్ ఇండియా పరిధిలో 16867 ర్యాంక్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మోక్షజ్ఞ మాట్లాడుతూ కష్టపడి చదివి ఎంబిబిఎస్ పూర్తిచేసి ఎంఎస్ చదివిన తర్వాత పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తానన్నారు. మోక్షజ్ఞకు ర్యాంకు రావడంపై విద్యార్థి చదివిన జవహర్ నవోదయ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, బంధువులు ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులకు కంప్యూటర్లు అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు
ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివి 550 పైన మార్కులు సాధించిన జిల్లాలోని 600 మందికి పైగా విద్యార్థులకు ప్రోత్సాహకంగా చంద్ర కంప్యూటర్ వరల్డ్ అధినేత చంద్రశేఖర్ తమ సొంత నిధులతో కంప్యూటర్లు అందజేశారు. ఇప్పటివరకు 300మంది విద్యార్థులకు కంప్యూటర్లు ఇచ్చామన్నారు. మిగిలిన వారికి త్వరలో అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా చంద్ర కంప్యూటర్స్ అధినేత చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ సంస్థ స్థాపించి 35 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతిభను ప్రోత్సహించి, విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో తమ సహకారాన్ని అందజేయాలనే సదుద్దేశంతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కంప్యూటర్లు అందజేస్తున్నామన్నారు. ఆదివారం జరిగిన కంప్యూటర్ల బహూకరణ కార్యక్రమంలో కంప్యూటర్ అందుకున్న చుంచులూరు గ్రామానికి చెందిన కలిశెట్టి జ్ఞాపిక తండ్రి రాజేంద్రకుమార్


విద్యార్థులకు కంప్యూటర్లు అందజేస్తున్న దృశ్యం

మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడానికి పెద్ద మొత్తంలో నగదు ఖర్చు చేసి చంద్ర కంప్యూటర్ వరల్డ్ అధినేత చంద్రశేఖర్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమం ఎంతో నిరుపమానమైనదని, మంచి సదుద్దేశంతో వారు అందజేసిన కంప్యూటర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చంద్ర కంప్యూటర్ వరల్డ్ సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



'కాకర్ల' గెలుపు సంబరాలు

ప్రజాశక్తి-ఉదయగిరి : దుత్తలూరు ఎస్ సి కాలనీలో ఎంఎల్ఏ కాకర్ల సురేష్ గెలుపు సంబరాలను కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం దుత్తలూరు మండలం ఎస్సీ నగర్‌లో నారా చంద్రబాబు నాయుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ గెలుపు, సంబరాల్లో భాగంగా కేకును కట్ చేసి మధ్యాహ్న భోజనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవకులైన ఎంఎల్ఏ కాకర్ల సురేష్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఘనవిజయం సాధించడంపై ఈ సంబరాలు జరుపుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఉదయగిరి మెట్ట ప్రాంతాన్ని అన్ని విధాల ఆదుకొని అభివృద్ధి పథంలో తీసుకుపోవాలని గెలుపొందిన ప్రజా సేవకులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో యనమల రత్నం చిన్న యనమల నాగరాజు యనమల రమేష్ యనమల వెంకట రమణయ్య సొంగా సుధాకర్ యనమల నవీన్ కుమార్, ఎంఆర్‌పిఎస్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాసులు మాదిగ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం


ప్రజాశక్తి-కావలి
"వామ్" కావలి మహిళా విభాగ్ ఆధ్వర్యంలో ఒంగోలు బస్టాండ్ వద్ద పాదర్తి నాగరాజు షాప్ దగ్గర చలివేంద్ర కార్యక్రమంలో పాదర్తి నాగరాజు ఆహ్వానం మేరకు ఆదివారం ముఖ్య అతిథిగా "జబర్దస్త్ ఫేమ్ అప్పారావు" విచ్చేశారు. వారు మాట్లాడుతూ గత 60 రోజులుగా బాటసారులకు, వృద్ధులకు, వికలాంగులకు, ఆటో కార్మికులకు, రిక్షా కార్మికులకు, మండుటెండలలో గత 60 రోజుల నుండి చల్లనిమంచి నీరు, మజ్జిగ, సాంబార్ అన్నం, లెమన్ రైస్, విజిటేబుల్ పలావ్, లడ్డు, కేసరి, ఇంకా దాతల సహకారంతో ప్రతిరోజు ఉచితంగా పంచుతున్నారు. ఈ చలివేంద్రాన్ని వారు నిర్వహించడం చాలా గొప్ప విషయమని, ఈ చలివేంద్ర కార్యక్రమానికి సహకరించిన మాతృశ్రేయోభిలాషి పాదర్తి నాగరాజుకు, వారి సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం తలపెట్టిన దుగ్గిశెట్టి హేమలత, అనుమల శెట్టి కామాక్షిలకు ప్రత్యేక ధన్యవాదాలు


చలివేంద్రంలో జబర్దస్త్ ఫేమ్ అప్పారావు

తెలిపారు. ఇక్కడికి విచ్చేసిన మహిళా మూర్తులందరికీ ఆ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు. మీరు మరిన్ని సేవలు చేయాలని ప్రజల మన్నలలు పొందాలని కొనియాడారు. కార్యక్రమంలో దుగ్గిశెట్టి హేమలత,అనుమల శెట్టి కామాక్షి, పానుగంటి జ్యోతి, పబ్బిశెట్టి కళ్యాణి, నేరళ్ళ సుధారాణి, పట్టా పార్వతి, పాదర్తి నాగరాజు, పాదర్తి ప్రసాద్ రావు, పాదర్తి ఉదయ్ కుమార్, పాదర్తి సురేష్ బాబు, చెన్న కొండలరావు ఓరుగంటి రవి, రఘుబాబు, సువర్ణ హోమ్ నీడ్స్ శ్రీనివాసులు ఏల్చూరి రవి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి విజయోత్సవాలు

ప్రజాశక్తి-అల్లూరు
ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయకేతనం మోగించిన సందర్భంగా ఆదివారం మండలంలోని సింగపేట గ్రామం అరుంధతీయవాడలో పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. కావలి ఎంఎల్ఏగా దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించిన మండల ప్రజలు ముఖ్యంగా సింగపేట గ్రామంలో గత కొద్ది సంవత్సరాలుగా ఆధిపత్యం ప్రదర్శిస్తున్న వైసిపిని కాదని టిడిపికి మెజార్టీ ఇవ్వడం పట్ల నాయకులు బండి అమర్‌రెడ్డి గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా అరుంధతీయవాడ ప్రజలు టిడిపికి వెన్నదండగా నిలవడంపై ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో ఈ చిన్న సమస్య ఉత్పన్నమైన తమదృష్టికి తీసుకొచ్చిన వెంటనే మండలస్థాయి నాయకులతో చర్చించి సమస్యలను త్వరితగతిన తీరుస్తానని మాటిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు అరగల రమణయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామం తాళ్లూరు రోడ్డు దేవుడి పాదాలు వద్ద వెలసి ఉన్న శ్రీ నాగవరపమ్మ అమ్మవారికి గణపతి, లక్ష్మీనారాయణ, మృత్యుంజయ హోమాలను పండితులు వరాహచలం సాయిరాం చార్యులు వారి ఆధ్వర్యంలో మాలేపాటి నాగేశ్వరరావు, యారం శ్రీనివాసులు రెడ్డి, మాలేపాటి నాగభూషణం, నాగేంద్ర, గంట మల్లి, గున్న మాలకొండయ్య దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని వారి మొక్కుబడును తీర్చుకున్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు డబ్బిరూ శ్రీధర్, శిరీష, అభినయ్ గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-కావలి




తెనాలి జనసేన పార్టీ ఆఫీస్‌లో తెనాలి నియోజకవర్గంలో రికార్డు స్థాయి మెజారిటీతో ఎంఎల్ఏగా గెలుపొందిన నాదెండ్ల మనోహర్‌ను ఆదివారం జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ గౌరవప్రదంగా కలిసి, శాలువాతో కప్పి, పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి, పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెనాలిలో మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక మెజారిటీతో గెలు పొంది రికార్డు సృష్టించారన్నారు. తెనాలిలో ఇదివరకే రెండుసార్లు ఎంఎల్ఏగా గెలిచి అభివృద్ధి చేసిన ఘనత వారిదేనన్నారు. ఇప్పుడు మరింత అభివృద్ధి చేస్తారని అలానే ఎంతో రాజకీయ అనుభవం ఉన్న వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మినిస్టర్‌గా కూడా పదవీ స్వీకారం చేసి రాష్ట్రానికి కూడా ఎంతో మేలు చేస్తారని దృఢ సంకల్పం తనకు ఉందని తెలిపారు. మనోహర్ ప్రమాణస్వీకారం చేసిన తరువాత తప్పక కలుద్దాం అని తెలిపారన్నారు.



కావ్యక్రిష్ణారెడ్డికి అభినందనలు

ప్రజాశక్తి-కావలి : కావలి టిడిపి కార్యాలయం వద్ద జనజాతరను తలపిస్తుంది. కావలి ఎంఎల్ఏగా కావ్య క్రిష్ణారెడ్డి గెలుపొందటంతో ఆదివారం సైతం టిడిపి కార్యాలయం, ఎంఎల్ఏ నివాసం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. 72యేళ్ల కావలి చరిత్రను తిరగ రాస్తూ 30,948 ఓట్ల మెజారిటీతో గెలుపొందడంతో తెలుగు తమ్ముళ్లు, అభిమానులతోపాటు పెద్దఎత్తున అధికారులు, ప్రజలు సైతం విచ్చేస్తుండటంతో ఆయన నివాసం, కార్యాలయం కిక్కిరిసిపోతుంది. బొకేలు అందజేస్తూ, శాలువాలతో సత్కరిస్తూ, తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. కావలి అభివృద్ధి కావ్యతోనే సాధ్యమని, కావలిని కాపు కాసే నాయకుడు కావ్య క్రిష్ణారెడ్డి అని విచ్చేసిన ప్రజలు అంటున్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన ఎంఎల్ఏ క్రిష్ణారెడ్డి తనపై చూపుతున్న వారికిధన్యవాదాలు తెలియజేశారు.


బురదమయంగా మారిన రోడ్డు


రోడ్డుపై మట్టిని తొలిగించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం
మండల కేంద్రంలోని గంగుంట రోడ్డు (సలీమ్ ల్యాబ్ వద్ద)పై టెలిఫోన్ ఆఫీసు దగ్గర ఉన్న రోడ్డుపై వర్షపు నీరు నిలబడి పోతున్నాయి. రోడ్డుకు ఇరుపక్కల మట్టి పేరుకొని పోవడంతో నీళ్లు వెళ్లే మార్గం లేక పాదచారులు ఆ నీళ్లలో నడుచుకొని పోతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేమార్గంలో వాహనదారులు వాహననలు నడుపుకొని వెళ్ళడం వల్ల ఆ నీళ్లు పాదచారులపై పడుతున్నాయి. బురద మట్టి మేట వేయడం వల్ల పాదచారులు నడుస్తున్నప్పుడు మట్టి జరుతుండడంతో అనేక మంది జారిపడుతున్నారు. పంచాయతీ అధికారులు, మండల అధికారులు స్పందించి రోడ్డు మీద ఉండే మట్టిని తొలిగించి నీళ్లు వెళ్లే ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కమిటీ కోరింది.

యనమదలలో వైసిపి అడ్డుకట్ట

- దశాబ్ద కాలపు ఆధిక్యతకు మోకాలొడ్డిన టిడిపి
- నాడు మెజారిటీలో హీరో.. నేడు జీరో..
- వైసిపి నేత కోరలు పీకిన జనం..
- యనమదలలో ఇదీ పరిస్థితి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్(చేజర్ల)
ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని చేజర్ల మండలంలోని యనమదల గ్రామం దశాబ్ద కాలంగా వైసిపి నేతల కనుసన్నల్లో ఉండేది. ఈ గ్రామాన్ని వారు తమ అడ్డాగా భావించే వారు. పంచాయతీ ఎన్నికల్లో వారిదే పై చేయి.. ఈ గ్రామంలో మొత్తం 595 ఓటర్లు ఉన్నారు. ప్రతి సార్వత్రిక ఎన్నికల్లో సామ, దాన, భేద మంత్రాలు జపించి వైసిపి నేతలు ఓటర్లను అధిక సంఖ్యలో వారి వైపు మళ్లించుకునేవారు. అయితే గత నెల మే 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి నేతల మంత్రాలన్నీ నిర్వీర్యమయ్యాయి. యనమదల గ్రామంలో 595 ఓట్లకు గానూ 556 ఓట్లు పోలయ్యాయి. అందులో టిడిపి ఆత్మకూరు ఎంఎల్ఏ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి 273 ఓట్లు రాగా.. అలాగే ప్రత్యర్థికి కూడా 273 ఓట్లు వచ్చాయి. మరో 10 ఓట్లు ఇతరులకు వెళ్లాయి. గతంలో ఆత్మకూరు నియోజవర్గంలో రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్నప్పుడు ఆనం రామనారాయణ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలు యనమదల గ్రామంలో చేపట్టారు. కాగా యనమదల గ్రామంలో ఎన్నికల ప్రచారానికి విచ్చేసి గ్రామ



ప్రజలకు మనో ధైర్యాన్ని కల్పించారు. గతంలో ఆయన హయంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రస్తుతం ఓటర్లు కూడా ఈ గ్రామంలో వైసిపి ముసుగు నుంచి బయటిపడి ఆనం రామనారాయణ రెడ్డికి అండగా నిలవడంతో వైసిపి అడ్డా సమానమైంది. దాంతో ఇరు పార్టీలకు సమాన ఓట్లు రావడంతో.. మెజార్టీ వస్తుందనుకున్న వైసిపి నేతల అంచనాలు ఆ గ్రామంలో చతికల పడ్డాయి. దాంతో వైసిపి నేతల వ్యూహం ఫలించకపోవడంతో ఒకప్పుడు హీరోలైన వైసిపి నేతలు నేడు జీరో అయ్యారని పలువురు విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

కొబ్బరికాయలు సమర్పణ

ప్రజాశక్తి వరికుంటపాడు
సార్వత్రిక ఎన్నికలలో ఉదయగిరి అసెంబ్లీ స్థానం నుండి కాకర్ల సురేష్ ఎంఎల్ఏగా గెలిచినందుకు మహమ్మదాపురం పంచాయతీ టిడిపి నాయకులు ప్రకాశం జిల్లా పామూరు మండలం అనమలగొండ శివరామయ్య స్వామి దేవస్థానంలో కాకర్ల సురేష్ గెలవాలని కోరుకొనగా ఎన్నికల ఫలితాలలో మంచి మెజార్టీ రావడంతో దేవుడికి నారికేలాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాకర్ల సురేష్ సతీమణి తమ గ్రామానికి వచ్చినప్పుడు అదేరోజు కాకర్ల సురేష్ గెలవాలని, తమను చల్లగా చూడాలని మొక్కుకోవడం జరిగిందన్నారు. అందుకోసం గ్రామస్తుల ఆధ్వర్యంలో మొక్కు తీర్చడానికి గ్రామ కమిటీ యూనిట్ విభాగ ఇన్‌ఛార్జి గంగవరపు



శివరామయ్య 25 నారికేలాలు సమర్పించుకున్నారన్నారు. చంద్రబాబు సిఎం కావాలని కోరుకోవడం జరిగిందని రెండు కోరికలు నెరవేరడంతో మొక్కు తీర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, మాజీ సర్పంచ్ చంద్ర ప్రభాకర్ నాయుడు, టిడిపి నాయకులు గంగవరం పుల్లయ్య, గంగవరపు పద్మయ్య, వేమసాని చిన్న వెంకయ్య, లోకసాని రవి, ఆవుల మధు, పట్టిపోయిన శేషు, కోనేటి ప్రసాద్ పాల్గొన్నారు.

కనకదుర్గమ్మకు పొంగళ్లు

ప్రజాశక్తి-బిట్రగుంట
బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామంలో కనకదుర్గమ్మకు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజాధి కార్యక్రమాలు నిర్వహించి తప్పెట్లు తాళాల మధ్య బాణసంచా వెలుగులతో పొంగళ్లు, ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాలిచర్ల రాజారెడ్డి, పాలిచర్ల శేఖర్ రెడ్డి, పాలిచర్ల దయాకర్ రెడ్డి, రేవూరి ప్రకాశం, ప్రభాకర్, మురళి రెడ్డి, రవీంద్ర రెడ్డి, క్రాంతిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.